# తురీయాతీతోపనిషత్తు

– బ్రహ్మశ్రీ కపిలవాయి రైవత

**ఉపోద్ఘాతము :**

బ్రహ్మదేవుడు శ్రీమన్నారాయణుడిని తురీయాతీతులగు (తురీయావస్థను దాటినవారు) అవధూతలకు మార్గమేమిటి ? వారి స్థితి ఎటువంటిది ? అని అడిగెను. అంతట భగవంతుడగు ఆదినారాయణుడు చెప్పసాగాడు – నీవు అడుగుచున్న అవధూతమార్గము లోకములో దుర్లభతరము. బాహుల్యము కాదు. అవధూత ఒంటరిగా ఉంటాడు. ఆ అవధూత నిత్యపవిత్రుడు, అతనే వైరాగ్యమూర్తి, జ్ఞానాకారుడు.

అవధూత మార్గమేమి అనగా – క్రమంగా కుటీచక, బహూదక, హంస, అను అవస్థలను దాటి సత్వగుణాభ్యాసము చేత పరమహంస అవస్థను పొందియున్నవాడు, ఆ తరువాత స్వరూపానుసంధానముచే ప్రపంచమంతటినీ యథాతథంగా ఎరిగినవాడు. దండము, కమండలము, యజ్ఞసూత్రము, కాషాయ వస్త్రములు, అట్లే కర్మలన్నిటినీ జలములో విసర్జించినవాడు, దిగంబరుడు, క్షౌరము, అభ్యంగస్నానము, ఊర్ధ్వ పుండ్రములు, బొట్టు మొదలగునవాటిని త్యజించినవాడు, పుణ్య–అపుణ్యమును, జ్ఞాన–అజ్ఞానములు, శీతోష్ణములు, సుఖ–దుఃఖములు, మాన–అవమానములు మొదలైన ద్వంద్వములను జయించివాడు, లోకవాసన, శాస్త్రవాసన, దేహవాసనలను వదిలినవాడు, గర్వ–మత్సర–దంభ–దర్ప–ఇచ్ఛ–ద్వేష–కామ–క్రోధ–లోభ–మోహ–హర్ష–అమర్ష–అసూయ భావనలను దగ్ధము చేసికొన్నవాడు, తన శరీరమును మరణించినవాని దేహమువలె చూచువాడు. భిక్షాటనచేత ప్రాణములను నిలుపుకోనుచున్నాడు.

అవధూత స్థితి ఎట్టిది అనగా – తనకంటే వేరైనది ఏమీ లేదు అనే భావనతో సంపదలను ఆత్మయందు ఉపసంహరింపజేసుకొన్నవాడు, దుఃఖంలో సుఖంలో ఉద్వేగము పొందక, కోరికలయందు స్పృహ లేనివాడు, వర్ణాశ్రమ–ఆచారములను త్యజించినవాడు, ఆత్మనిష్ఠయందు ఉండి తదితరమైనదంతా విస్మరించినవాడు, తురీయమునకు కూడా అతీతుడు. (జాగ్రత్–స్వప్న–సుషుప్తి–తురీయ అను నాలుగు అవస్థలను దాటినవాడు).

అట్టి అవధూత సర్వదా సర్వత్ర అద్వైతనిష్ఠుడై, ప్రణవమునే (ఓంకారము) ఆత్మగా కలిగినవాడై అద్వితీయ–ఆత్మానుభవముతో దేహత్యాగము చేయుచున్నాడు. ఈ విధంగా అవధూత కృతకృత్యుడు అగుచున్నాడు.

స్వస్తి

# తురీయాతీతోపనిషత్

శ్లో. ఓం తురీయాతీతోపనిషద్వేద్యం యత్పరమాక్షరమ్ ।
తత్తుర్యాతీతచిన్మాత్రం స్వమాత్రం చింతయేఽన్వహమ్ ॥
తురీయాతీతసంన్యాసపరివ్రాజాక్షమాలికా ।
అవ్యక్తైకాక్షరం పూర్ణా సూర్యాక్ష్యధ్యాత్మకుండికా ॥

హరిః ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ తురీయాతీతోపనిషత్ ప్రారంభః**

అథ తురీయాతీతావధూతానాం కోఽయం మార్గస్తేషాం కా స్థితిరితి పితామహో భగవంతం పితరమాదినారాయణమ్ పరిసమేత్యోవాచ । తమాహ భగవన్నారాయణో యోఽయమవధూతమార్గస్థో లోకే దుర్లభతరో నతు బాహుల్యో యద్యేకో భవతి స ఏవ నిత్యపూతః స ఏవ వైరాగ్యమూర్తిః స ఏవ జ్ఞానాకారః స ఏవ వేదపురుష ఇతి జ్ఞానినో మన్యంతే । మహాపురుషో యస్తచ్చిత్తం మయ్యేవావతిష్ఠతే । అహం చ తస్మిన్నేవావస్థితః సోఽయమాదౌ తావత్క్రమేణ కుటీచకో బహూదకత్వం ప్రాప్య బహూదకో హంసత్వమవలంబ్య హంసః పరమహంసో భూత్వా స్వరూపానుసంధానేన సర్వప్రపంచం విదిత్వా దండకమండలుకటిసూత్ర కౌపీనాచ్ఛాదనం స్వవిధ్యుక్తక్రియాదికం సర్వమప్సు సంన్యస్య దిగంబరో భూత్వా వివర్ణజీర్ణవల్కలాజిన పరిగ్రహమపి సంత్యజ్య తదూర్ధ్వమమంత్రవదాచరన్క్షౌరా భ్యంగస్నానోర్ధ్వపుండ్రాఽదికం విహాయ లౌకికవైదికమ ప్యుపసంహృత్య

సర్వత్ర పుణ్యాఽపుణ్యవర్జితో జ్ఞానాజ్ఞానమపి విహాయ
శీతోష్ణసుఖదుఃఖమానాఽవమానం నిర్జిత్య వాసనాత్రయ
పూర్వకం నిందాఽనిందగర్వమత్సరదంభదర్పేచ్ఛాద్వేషకామక్రోధలోభ
మోహహర్షాఽమర్షాఽసూయాఽత్మసంరక్షణాఽదికం దగ్ధ్వా స్వవపుః
కుణపాకారమివ పశ్యన్నయత్నేనానియమేన లాభాఽలాభౌ సమౌ
కృత్వా గోవృత్త్యా ప్రాణసంధారణం కుర్వన్యత్ప్రాప్తం తేనైవ
నిర్లోలుపః సర్వవిద్యాపాండిత్యప్రపంచం భస్మీకృత్య స్వరూపమ్
గోపయిత్వా జ్యేష్ఠాజ్యేష్ఠత్వానపలాపకః సర్వోత్కృష్టత్వ
సర్వాత్మకత్వాద్వైతం కల్పయిత్వా మత్తో వ్యతిరిక్తః కశ్చిన్నా
న్యోఽస్తీతి దేవగుహ్యాదిధనమాత్మన్యుపసంహృత్య దుఃఖేన నోద్విగ్నః
సుఖేన నానుమోదకో రాగే నిఃస్పృహః సర్వత్ర శుభాశుభయో రనభిస్నేహః
సర్వేంద్రియోపరమః స్వపూర్వాపన్నాశ్రమాచారవిద్యా
ధర్మప్రాభవమననుస్మరంత్యక్తవర్ణాశ్రమాచారః సర్వదా
దివానక్తసమత్వేనాస్వప్నః సర్వదాసంచారశీలో దేహమాత్రవశిష్టో
జలస్థలకమండలుః సర్వదానున్మత్తో బాలోన్మత్తపిశాచవదేకాకీ
సంచరన్నసంభాషణపరః స్వరూపధ్యానేన నిరాలంబమవలంబ్య స్వాత్మనిష్ఠానుకూలేన
సర్వం విస్మృత్య తురీయాతీతావధూతవేషేణాద్వైతనిష్ఠాపరః
ప్రణవాత్మకత్వేన దేహత్యాగం కరోతి యః సోఽవధూతః స
కృతకృత్యో భవతీత్యుపనిషత్ ॥ ఓం తత్సత్ ॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణామేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి తురీయాతీతోపనిషత్సమాప్తః**